News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in


# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :289 | ఖమ్మం | ఆదివారం నవంబర్ 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad





## మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వలేం

### దేశంలో ఎక్కడా జాతీయ హోదా కల్పించలే

- వరంగల్ అభివృద్ధిపై కేంద్రం ప్రత్యేక శ్రద్ధ
- హెరిటేజ్ సిటీ, స్మార్ట్ సిటీగా నిధులు ఇచ్చాం
- భద్రాచలాన్ని 50 కోట్లు, రామప్పను 150 కోట్లతో డెవలప్ చేస్తున్నం
- ప్రసాద్ స్కీం కింద రామప్ప, భద్రాచలం, అలంపూర్ టెంపుల్స్
- వరంగల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 2లో..

మేడారం జాతరకు జాతీయ హెూదా ఇవ్వలేమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. దేశంలోఏ ఉత్స వాలకు ఇప్పటి వరకు జాతీయ హెూదా ఇవ్వలేదని, అది సాధ్యమే కాదని అన్నారు. ఇవాళ ఉదయం వందేభారత్ రైలులో హైదరాబాద్ నుంచి వరంగల్ చేరుకున్న ఆయన వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను, కోచ్ ఫ్యాక్టరీని, జాతీయ రహదారులు, స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం నగరంలోని భద్రకాళి అమ్మవారిని, వేయి స్థంబాలగుడిని దర్శించుకుని మొక్కులు చె ల్లించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడు తూ.. మేడారం జాతర అభివృద్ధికి కట్టుబడి



## ర్యాపిడో డ్రైవర్ ఖాతాలో ₹331 కోట్లు!!

### ఈడీ రెయిడ్స్‌లో నమ్మలేని నిజాలు

- ఆ అకౌంట్ నుంచి ఓ పెళ్లికి కోటి వినియోగం
- అనుమానంతో దర్యాప్తు చేపట్టిన ఈడీ
- అక్రమ బెట్టింగ్ నిర్వాహకులు వాడుతున్నట్లు గుర్తింపు

ర్యాపిడో డ్రైవర్కు చెందిన బ్యాంక్ అకౌంట్లో రూ.331 కోట్ల నగదు ఉన్నట్లు ఈడీ గుర్తించిన లోతుగా దర్యాప్తు చేపట్టింది. ఈ నేపథ్యంలో బెట్టింగ్ రాకెట్ ముఠా ఈ అకౌంట్ ను వినియోగిస్తున్నట్లుగా తెలిసింది. గుజరాత్కు చెందిన యువ రాజకీయ నేత ఆదిత్య జులా పెళ్లికి ఆ అకౌంట్ నుంచి కోటి రూపా యల వరకు నిధులు అందినట్లుగా ఈడీ కనుగొంది. ఈ స్థాయిలో నిధులు అందడంపై ప్రశ్నలు తలెత్తాయి. 1ఎక్స్ బెట్ అక్రమ బెట్టింగ్ రాకెట్ పై దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఈడీ ఈ విషయాలను గుర్తించింది. బెట్టింగ్ రాకెట్ ముసుగులో జరిగిన మనీ లాండరింగ్ గుట్టు రట్టు చేసింది. 2024 ఆగస్టు నుంచి 2025 ఏప్రిల్ మధ్య కాలంలో ర్యాపిడో డ్రైవర్ అకౌంట్ లో రూ.331.36 కోట్లు జమైనట్లు



వివరాలు 2లో..

## 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు



- పవన్ కల్యాణ్ 'తెలంగాణ' వ్యాఖ్యలు.. ప్యాకేజీ స్టార్ అంటూ తెలంగాణ ఎమ్మెల్యే తీవ్రవ్యాఖ్యలు
- తెలంగాణ నాయకుల దిష్టి వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న పవన్ కల్యాణ్
- దమ్ముంటే టీడీపీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్
- పవన్ కల్యాణ్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..

## తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. ముగిసిన మొదటి విడత నామినేషన్లు



- సాయంత్రంతో ముగిసిన మొదటి విడత నామినేషన్ల గడువు
- మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డుల్లో నామినేషన్ల స్వీకరణ
- వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన శుభలేఖ సుధాకర్

- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం
- రవీంద్ర భారతి ఆవరణలో విగ్రహావిష్కరణ
- విగ్రహ ఏర్పాటుకు అనుమతించినందుకు కృతజ్ఞతలు తెలిపిన సుధాకర్



వివరాలు 2లో..

## నాయకుడు ఎప్పటికైనా నాయకుడే

- కేసీఆర్ బయటకు రావడం లేదన్న కాంగ్రెస్ విమర్శలపై కేటీఆర్ స్పందన
- కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావడం లేదని అంటున్నారన్న కేటీఆర్
- గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే ఉంటుందని వ్యాఖ్య




మాజీ ముఖ్యమంత్రి, తమ పార్టీ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రావడం లేదని కాంగ్రెస్ నాయకులు చేసిన విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ ఏడాదిన్నరగా బయటకు రావడం లేదని అంటున్నారని, గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్‌గానే

వివరాలు 2లో..

## తెలంగాణలో అతిపెద్ద సైబర్ ఫ్రాడ్..

### డాక్టర్ నుంచి రూ.14 కోట్ల 60 లక్షలు కొట్టేసిన.. కిలాడీ లేడీ




- హైదరాబాద్ వైద్యుడికి సైబర్ కేటుగాళ్ల వల
- నకిలీ షేర్ ట్రేడింగ్ పేరుతో రూ. 14.61 కోట్ల మోసం
- ఫేస్‌బుక్ పరిచయంతో మొదలైన ఫ్రాడ్
- రాష్ట్రంలోనే అతిపెద్ద వ్యక్తిగత సైబర్ మోసంగా గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

హైదరాబాద్ ఎర్రగడ్డకు చెందిన ఓ డాక్టర్ కు ఫేస్ బుక్ లో పరిచయమైన ఓ మహిళ రూ.14 కోట్లు కుచ్చు టోపీ పెట్టిన సంగతి తెలిసిందే. ఫేస్ బుక్ లో పరిచయమైన మహిళ తాను విడోనని చెప్పి డాక్టర్ కు పరిచయమైనట్టుగా హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ కేవీఎం ప్రసాద్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఫేస్ బుక్ లో డాక్టర్ కు మహిళ నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది . ఫ్రెండ్ రిక్వెస్ట్ యాక్సెప్ట్ చేసిన అనంతరం తాను వీడో అని పరిచయం చేసుకుని మాటలు కలిపింది. తాను పనిచేస్తున్న సిఎన్సి కంపెనీలో పెట్టుబడులు పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మించింది. దీంతో డాక్టర్ ఆమె

వివరాలు 2లో..

# తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. ముగిసిన మొదటి విడత నామినేషన్లు

తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల మొదటి దశకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ గడువు సాయంత్రంతో ముగిసింది. మొదటి విడతలో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు నామినేషన్లు స్వీకరించారు. ఆదివారం నామినేషన్ల పరిశీలన ఉంటుందని,

అదే రోజు చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడిస్తారని అధికారులు తెలిపారు. సోమవారం అప్పీలు స్వీకరణ, డిసెంబర్ 2న అప్పీళ్ల పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు.డిసెంబర్ 3న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలను వెల్లడిస్తారు. వచ్చే నెల 11న పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఉపసర్పంచ్ ఎన్నిక జరుగుతాయని అధికారులు తెలిపారు. రేపటి నుండి డిసెంబర్ 2 వరకు రెండవ విడత ఎన్నికల నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండవ విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలకు, 38,350 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.ఇదిలా ఉండగా, వికారాబాద్ తాండూరు మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు

దాఖలు చేసే ప్రక్రియ రాత్రి 7 గంటలు దాటినా కొనసాగింది. పదుల సంఖ్యలో అభ్యర్థులు ఉండటంతో రాత్రి 9 గంటల వరకు ప్రక్రియ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల గడువు ముగిసింది. ఆ సమయానికి క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్ పత్రాల దాఖలుకు అనుమతిస్తున్నారు.

# విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి : భట్టి



స్పష్టమైన అవగాహనతో విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరాలని తీర్చిదిద్దుతున్నామని, సిఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సహచరులు కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు. తెలంగాణను ప్రపంచస్థాయి నగరంగా, రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని భట్టి అధికారులకు సూచించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరడానికి పెట్టుబడులు రావాలని, ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందితేనే ఆశించిన స్థాయిలో ఎకానమీ ఉంటుందని పేర్కొన్నారు. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నామని,

పదేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని, 2014లో పవర్ డిమాండ్ లో 6,755 మెగావాట్లు ఉండేదని చెప్పారు. 2025లో 18,138 మెగావాట్లకు పెరిగిందని, 2034 నాటికి 39,229 మెగావాట్లకు, 2025 నుంచి ప్రతి ఏటా 8.50 శాతం పెరుగుతుందని అన్నారు. 2047 నాటికి ప్రతి ఏటా 10 శాతం పవర్ గ్రోత్ అవసరం ఉంటుందని, విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్ గ్లోబల్ హబ్ కు మారబోతోందని, 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని గుర్తుచేశారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెరగాలని, ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి 24,760 మెగావాట్లు అని..విద్యుత్ స్టోరేజ్ పై ఇప్పటి వరకు ఎలాంటి ప్రణాళికలు చేయలేదని చెప్పారు. విద్యుత్ ను బ్యాటరీ స్టోరేజ్, పంప్ డ్ స్టోరేజ్ ల్లో అందుబాటులోకి తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్ డ్ స్టేరేజ్ పాయింట్లకు అవకాశం ఉందని, పంప్ డ్ స్టోరేజ్ కు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# దిత్వా తుఫాన్ నేపథ్యంలో అధికారులు అందరూ అందుబాటులో ఉండండి.



దిత్వా తుఫాన్ నేపథ్యంలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురవనున్న తరుణంలో నగరంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే సాయం అందించేందుకు అన్ని విభాగాల అధికారులు అందుబాటులో అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు.తుఫాన్ నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులు, సిబ్బందికి కమిషనర్ దిశానిర్దేశం చేశారు. దిత్వా తుఫాన్ నేపథ్యంలో రెండు రోజులపాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సాయం అందించేందుకు అందరు అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యాలయంలో 24గంటల పాటు టోల్ ఫ్రీ నంబర్లు 0877 – 2256776, 9000822909 లో అందుబాటులో ఉంటారని తెలిపారు.కాలువల్లో ఎక్కడా మురుగునీరు ఆగి, రోడ్లపైకి రాకుండా చెత్త తొలగించాలని సిబ్బంది ని ఆదేశించారు.

వర్షాల వలన త్రాగునీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది కాబట్టి, నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షలు నిర్వహించి, క్లోరినేషన్ చేయాలనీ తెలిపారు. ఎక్కడైనా నీటి కలుషితం జరిగితే సరఫరా ఆపి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ప్రజలు కాచి వాడగట్టిన నీరు తాగాలని తెలిపారు.మ్యానహోల్ ఓపెన్ చేసిన ప్రాంతాల్లో ను, అండర్ బ్రిడ్జిల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. అండర్ బ్రిడ్జిల వద్ద వర్షపునీరు ఆగకుండా మోటార్లతో నీరు పంపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు.హోర్డింగులు, ఫ్లెక్సీలు కింద పడకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచంచారు.ప్రజలకు జబ్బులు ప్రబలకుండా ఏఎన్ఎం లు తగుచర్యలు చేపట్టాలని సూచించారు.ఎక్కడైనా చెట్లు పడేలా ఉన్నా, విద్యుత్ అంతరాయం ఏర్పడినా కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని తెలిపారు. పురాతన భవనాల్లో నివాసం ఉండొద్దని ప్రజలకు సూచించారు.నగరపాలక సిబ్బంది రైన్ కోట్లు, రేడియం స్టిక్కర్ జాకెట్లు ధరించి విధులు నిర్వహించాలని ఆదేశించారు.అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు.

# దశ దిశ మార్చిన దీక్షా దివస్.. తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు..




ప్రధాన చౌరస్తాలో నవంబర్ 29 దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి వారి చేతుల మీదుగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలతో ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాల్ల హరిష్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు. కానీ రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షా దివస్! అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం! అది అరవై ఏండ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్ ఆ 11 రోజులు.. తెలంగాణ నలుదిశలను ఏకం చేసింది. 'ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, తన ఉద్యమంపై నమ్మకం ఏ నాయకుడికి ఉంటుంది? ఒక్క కేసీఆర్‌కు తప్ప. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీనీ కదలించింది. ఢిల్లీని వణికించింది! 2009 నవంబర్ 29... వలస పాలనపై అంతిమ సమరానికి సన్నద్ధమైన తెలంగాణం..పోరు గడ్డపై నిలబడి తెలంగాణ తరఫున కేసీఆర్ చేసిన ఆమ 'రణం'..ఒక్క పిలుపుతో కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ జన సైన్యం..ముక్కోటి తెలంగాణ బిడ్డల ఆకాంక్షలే ఆయన కవచం... పోరు భూమిలో మరణానికి ఎదురు వెళ్లిన కేసీఆర్ మొండి ధైర్యం....అకుంఠిత దీక్షను చూసి ఆసేతుహిమాచలం ఆశ్చర్య పోయిన వైనం....తెలంగాణ ప్రకటన రూపంలో కేసీఆర్ సాధించిన అద్భుత విజయం....తెలంగాణ స్వ రాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ..కేసీఆర్ అద్భుత పోరాటాన్ని స్మరించుకుంటూ....దీక్షా దివస్‌ను జరుపుకుందాం..అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్,రమణ రెడ్డి,రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్రమొగిలి,జాహిద్ పాషా,కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి,రామస్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం,బూరుగు వంశీక్రిష్ణ,అత్తరుదిన్, బోట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్ రావు,సిగిరి రాము,నడిపల్లి సాయి,షరీప్,తిరుమల్,గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్,కొండ సురేష్,అనిల్,పోయిల రవి,శ్యామ్, ప్రవీణ్, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాపిడో డ్రైవర్ అకౌంట్లో 331 కోట్లు

- మొదటి పేజీ తరువాయి

అధికారులు గుర్తించా రు. ఆ అకౌంట్ నుంచి ఆదిత్య జులా ఆడంబరమైన పెళ్లికి ఖర్చుల కోసం డబ్బును వాడారు. ఆ పెళ్లి జంటతో ర్యాపిడో డ్రైవర్కు ఎలాంటి సంబంధం లేదని తేలడంతో.. అతడి బ్యాంక్ ఖాతాను మ్యూల్ అకౌంట్ గా వాడినట్లు ఈడీ భావిస్తోంది. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి నగదు డిపాజిట్ కావడం, ఆపై వేరే ఖాతాలకు ట్రాన్స్ఫర్ కావడాన్ని పరిశీలించిన ఈడీ.. అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలతో సంబంధమున్నట్లు తేల్చింది. బెట్టింగ్ నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో దాచేందుకే ఇలా మ్యూల్ అకౌంట్లను వాడినట్లుగా అనుమానం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజలకు ఈడీ పలు సూచనలు చేసింది. మీ బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్, డెబిట్ / క్రెడిట్ కార్డులు, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ యాక్సెస్ వంటి వాటిని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించింది. అదేవిధంగా గుర్తు తెలి యని వ్యక్తుల కోసం చెక్కులు, ఇతర ఆర్థిక పత్రాలపై సంతకాలు చేయవద్దని కోరింది. అకౌంట్లో అనుమా నాస్పదంగా డిపాజిట్లు, విత్ డ్రాలు జరిగితే వెంటనే బ్యాంకును సంప్రదించి ఫిర్యాదు చేయాలని తెలిపింది. %ఘుటఎశీజూ. ఖఅఎఞ్ఘుతీయిఖ్ఫ్ర్తఱ.ౖస్రశీజ.ఱఅ% పోర్టల్ లో మీ పేరుపై ఉన్న ఫోన్ నంబర్లను చెక్ చేసి, వాటిలో వాడని నంబర్లను డియాక్టివేట్ చేయాలని తెలిపారు.

## మేడారం జాతరకు జాతీయ హొదా ఇవ్వలేం

- మొదటి పేజీ తరువాయి

ఉన్నామని చెప్పారు. వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, స్మార్ట్ సిటీగా డెవలప్ చేస్తున్నామని అన్నారు. హెరిటేజ్ సిటీగా కూడా నిధులు కేటాయించామని వివరించా రు. రాష్ట్రంలో భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని రూ. 50 కోట్లతో, రామప్ప దేవాలయాన్ని రూ. 150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ప్రసాద్ స్కీం కింద అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని, రామప్ప, భద్రాచలం ఆలయాన్ని ఎంపిక చేసిన అభివృ ద్ధి చేస్తున్నట్టు ఆయన వివరించారు. కేంద్రం చొరవతో రామప్ప, వేయి స్థంబాల గుడికి పూర్వవైభవం వచ్చిందని అన్నారు. భక్తుల అవస రాలకు తగట్టు వసతులు సమకూరుస్తామని,ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ సహకారం కోసం లేఖ రాస్తేస్పందన లేదన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన శుభలేఖ సుధాకర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ సినీ నటుడు శుభలేఖ సుధాకర్ మర్యాదపూ ర్వకంగా కలిశారు. డిసెంబర్ 15న రవీంద్ర భారతి ఆవరణలో దివంగత ఎస్పీ బాలసుబ్ర హ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాల్సిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

రవీంద్ర భారతి ఆవరణలో విగ్రహ ఏర్పాటుకు అనుమతించినం దుకు ఎస్పీ బాలు కుటుంబం తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.గాయకుడు బాలసుబ్రహ్మణ్యం తెలుగు, తమిళ, కన్నడ, హిందీ తదితర భాషల్లో సుమారు 40 వేలకు పైగా పాటలు పాడి శ్రోతల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. అంతేకాకుండా పలు తెలుగు, తమిళ చిత్రాల్లో నటించి మెప్పించారు. సినిమాల్లోనే కాకుండా టీవీ రంగంలో ఆయన పాడుతా తీయగా, పాడాలని ఉంది లాంటి కార్యక్రమాలను నిర్వహించి ఎంతోమంది నూతన గాయనీ, గాయకులను వెలుగులోకి తెచ్చారు. ఆయన 2020 సెప్టెంబర్ 25న కన్నుమూశారు.

## తెలంగాణలో అతిపెద్ద సైబర్ ఫ్రాడ్..

- మొదటి పేజీ తరువాయి

మాటలు నమ్మి సెప్టెంబర్ నుంచి పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. ఒక్కసారి వచ్చిన లాభాల్లో 86 వేలు విత్ డ్రా చేసుకున్నారు. దాంతో నమ్మకం కుదరడంతో విడతలవారీగా తనకున్న ఆస్తులను కుదువ పెట్టి రూ.14 కోట్లు పెట్టుబడులు పెట్టారు. అమౌంట్ విత్ డ్రా చేసుకోవాలంటే 30 శాతం ట్యాక్స్ కింద రూ.7.5 కోట్లు చెల్లించాలని సూచించారు. ఇందులోనూ తన తరుపున 50 శాతం ట్యాక్స్ చెల్లించాలని మోనికా పేరుతో డాక్టర్‌ను ట్రాప్ చేసిన సైబర్ నేరగాళ్లు పట్టుబట్టారు. నవంబర్ 26 వరకు 60 రోజుల వ్యవధిలో మొత్తం రూ.14.61 కోట్లు ఆ డాక్టర్ నుంచి కొల్లగొట్టారు. దీంతో మోసపోయానని గుర్తించిన డాక్టర్.. నవంబర్ 27న సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ఆశ్రయించాడు. చాటింగ్‌లకు సంబంధించి స్క్రీన్ షాట్స్, బ్యాంక్ ట్రాన్సాక్షన్స్, ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్ వివరాలను వారికి అందించాడు. 14 కోట్ల రూపాయలను సైబర్ నేరగాళ్లు పలు మ్యూల్ అకౌంట్లోకి మళ్ళించారు. అయితే కేవలం కోటి 20 లక్షల రూపాయల మాత్రమే ఫ్రీజ్ చేయగలిగాం. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్ లో మెసేజ్ ల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అత్యాశ వల్ల చాలామంది మోసపోతున్నారు.. సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రివి కాలేవు

తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరిచెట్లు ఎండిపోతున్నాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ నేత, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్‌కు 70 ఏళ్లు వచ్చినా ముఖ్యమంత్రి కాలేరని, ఆయన ఒక ప్యాకేజీ స్టార్ అని విమర్శించారు. తమ దిష్టి తగిలితే పవన్ కల్యాణ్ గెలిచేవారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.దమ్ముంటే తెలుగుదేశం పార్టీని వదిలి ఒంటరిగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. తెలంగాణ నాయకుల నరదిష్టి తగిలినందుకే కోనసీమ జిల్లాలో కొబ్బరి చెట్లు మొండెం లేకుండా అయ్యాయని పవన్ కల్యాణ్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. అదే నిజమైతే, ఇతరులు బాగుపడవద్దనే ఉద్దేశం తెలంగాణ వారికి ఉంటే ఆంధ్ర వాళ్లు హైదరాబాద్, తెలంగాణలో వ్యాపారాలు చేసుకునేవారా అని ప్రశ్నించారు. నీటిపారుదల, నిర్మాణం సహా వివిధ రంగాల్లో ఆంధ్ర వాళ్లు ఉన్నారని, తాము ఒక్క మాట కూడా అనడం లేదని అన్నారు.పవన్ కల్యాణ్ ఇష్టానుసారం మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్?కు ఉప ముఖ్యమంత్రి అయ్యేవారా అన్నారు. ఆయన ఉండేది, వ్యాపారం

చేసుకునేది మాత్రం తెలంగాణలోనే అని గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ నాయకులది నరదిష్టి అయితే ఆయన హైదరాబాద్‌లో

ఆస్తులు ఎందుకు కొనుగోలు చేశారని ప్రశ్నించారు.పవన్ కల్యాణ్ తెలంగాణలో ఉన్న ఆస్తులను అమ్ముకుని విజయవాడలో ఉండాలని సవాల్ చేశారు. తాను కూడా పవన్ కల్యాణ్ అభిమానినేనని, అందుకే ఆయన ఓజీ సినిమా ఫ్లాప్ అయినా నిర్మాత నష్టపోకూడదనే ఉద్దేశంతో రూ.800 పెట్టి టికెట్ కొనుగోలు చేశానని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన తప్పుగా మాట్లాడారు కాబట్టి అది తప్పని చెబుతున్నానని వ్యాఖ్యానించారు.

## నాయకుడు ఎప్పటికైనా నాయకుడే

- మొదటి పేజీ తరువాయి

ఉంటుందని గుర్తుంచుకోవాలని అన్నారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు.పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే అప్పుడు అసలు విషయం తెలుస్తుందని అన్నారు. తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లిని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే చోట తిరిగి తెలంగాణ తల్లిని పెట్టే బాధ్యత తమదే అన్నారు.

# పసుపులేటి శ్రీలత దంపతులు కాంగ్రెస్ లోకి చేరిక

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**



**సికె న్యూస్ ప్రతినిధి,నేలకొండపల్లి :** నేలకొండపల్లి పట్టణానికి చెందిన సాయిరాం మెడికల్ నిర్వాహకులు పసుపులేటి శ్రీలత – ఉపేందర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... "కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గెలుపు గుర్రాలకే అవకాశం ఉంటుంది" అని స్పష్టంచేశారు. అందరూ ఏకతాటిపై పనిచేసి పార్టీ అభ్యర్థిని ఘనవిజయంతో గెలిపించాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, రాంబాబు, దోసపాటి చంద్రశేఖర్, కనమర్లపూడి రమేష్, రాయపూడి నవీన్, ఐతనబోయిన శ్రీను, మన్నే రవి, లక్కమ్ ఏడుకొండలు, కొడాలి గోవిందరావు, వాకా శ్రీనాథ్, రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సుభాన్, వంగవీటి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# భద్రాచలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా..

**స్వతంత్ర అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 29.** భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న పూనెం ప్రదీప్ కుమార్ నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని, పట్టణ అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తున్నానని తెలిపారు. భద్రాచలంలో ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. పట్టణంలోని అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, శుభ్రత, కాలువల విస్తరణ, రహదారుల మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని ప్రకటించారు. పార్టీలకు అతీతంగా, ప్రజలే తన బలం అని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని పూనెం ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా స్వతంత్ర అభ్యర్థిగా భద్రాచల ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని చెప్పారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో రేపాక రామారావు గుప్తా, గుమ్మలూరి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి

**శాలువా కప్పి అభినందించిన రామసహాయం**



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ..పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని శనివారం నగరంలోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, ముల్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి ...

- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **లైటింగ్, గ్రీనరీ, వాల్ పెయింటింగ్ ఏర్పాటుతో కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు**
- **కళలు, సాంస్కృతిక కార్యక్రమాల అవసరాలకు తగట్టు కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దాలి**
- **భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి, చేపట్టవలసిన ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -30**
ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. భక్తరామదాసు కళాక్షేత్రం ఆకర్షణీయంగా తయారు చేయడం, సౌండ్, ఆడియో వ్యవస్థను మెరుగు పర్చడం, పూర్తి స్థాయిలో లైటింగ్ ఏర్పాటుకు చర్యలు, గోడలకు సంప్రదాయక వాల్ పెయిటింగ్స్, సీటింగ్ అరేంజ్మెంట్స్, టాప్ ప్రూఫ్ వాటర్ లీకేజీ, కళాక్షేత్రం బయట పరిసరాల్లో గ్రీనరికి చర్యలు, పూర్తి స్థాయి మరమ్మత్తు పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారు చేయడం, కళాక్షేత్రంలో ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా రూపొందిచాలని అన్నారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో మైక్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని తెలిపారు. ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా స్టేజీ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు తయారుచేసిన మోడల్ డిజైన్ మ్యాప్ లు, ఆర్కిటెక్చర్ రూపొందించి నమూనా వీడియోను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ దీక్షా రైనా, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమీషనర్ అనిల్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు సైదులు, మునిసిపల్ డిఇ ధరణి కుమార్, ట్లౌన్ ఫ్లానింగ్ అధికారి సంతోష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తాళ్లూరి స్వప్న



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈ కార్యక్రమంలో... మండల కాంగ్రెస్ నాయకులు జగన్నాధపురం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపురం గ్రామబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన చాపల మడుగు వీరబాబు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నామినేషన్ దాఖలు చేసిన మరియు 8 మంది వార్డు సభ్యులు కూడా టిఆర్ఎస్ పార్టీ చెందినవారు కూడా నామినేషన్ దాఖలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భర్త బండి రామారావు గోగుల నరసింహారావు బండి సైదులు సికిందర్ రావు, చింతల రామకృష్ణ మరీదు మధు గోపాలరావు ఐతం రమేష్ టిఆర్ఎస్ కార్యకర్తలు మరియు మహిళా సంఘ అధ్యక్షులు గ్రామ ప్రజలు పాల్గొన్నారుద

# 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు....



- **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**
- **220 కోట్లతో అభివృద్ధి క్రింద త్రాగునీటి పనులు**
- **నగరాన్ని ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
- **ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, నవంబర్ -30** :ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాభిషేకాన్ని విజయవంతం చేయండి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి:** డిసెంబర్ 6న ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పుష్పాభిషేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈరోజు పుష్పాభిషేక కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిడమర్తి రవి ఆధ్వర్యంలో చేపట్టిన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి రోజు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పైన హెలికాప్టర్ ద్వారా నిర్వహించే పుష్పాభిషేకం కార్యక్రమానికి వేలాదిమందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని అంబేద్కర్ గారిని వారి ఆలోచనలను గౌరవించే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో బోమ్మర స్టాలిన్, బోరెల్లి సురేష్, అందే కృష్ణ, నక్క మహేష్, మాడుగుల శివ, సమ్మయ్య, భావాండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల వేళ రఘునాథపాలెం లో భారీ చేరికలు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం** నియోజక వర్గం రఘునాధపాలెం గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ నుండి దాదాపు 100కు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పథకాల పట్ల ఆకర్షితులై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ సమక్షంలో దాదాపు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది వారిలో ముఖ్య నాయకులు మంద వెంకటయ్య,బండారి కనకయ్య, మంద నరేష్,మేక రాం నారాయణ, ఏరువా వెంకటేశ్వర్లు, ధర్నా నర్సింహా రావు, భూక్యా కుమార్, పులిపాటి శేషగిరి,జాలాది కృష్ణ,టూరిగంటి ప్రసాద్, కొమ్ము వెంకటేశ్వర్లు,గిరిజాల శ్యాంఈర్లాల శ్యామ్,పేరబత్తిన ప్రసాద్,కొండ్రు బలరాం,క్రిష్ణ ఈరోజు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు..
ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు మనుకొండ రాధా కిషోర్ ,ఖమ్మం పట్టణ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ,తాతా రఘురాం గ్రామ శాఖ అధ్యక్షులు బోయిన వెంకట నరసయ్య,గుడిపుడి రామారావు, అల్లిక సిత్తయ్య, రెంటల ప్రసాదు,గాజుల కృష్ణ, గాజుల వెంకటేశ్వర్లు, నంద్యా నాయక్,ధరవాత మంగు,పందుల ఉపేందర్, చిక్కుల రామయ్య, చందా వెంకయ్య మొదలగువారు పాల్గొన్నారు..

# ఆర్. ఎం. వో. డాక్టర్ కళావతి బాయి సేవలు ప్రశంసనీయం.

**జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆర్ ఎం వో డాక్టర్ కళావతి బాయి కు ఘన సత్కారం.**

**సికె న్యూస్ ప్రతినిధి నవంబర్ 30:** ఖమ్మం జిల్లా ఇన్చార్జి డీఎం హెచ్ వో గా విశేష సేవలందించి, గత నెలలో ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో సివిల్ సర్జన్ ఆర్ఎంవో గా విధులు నిర్వహిస్తూ...ఈనెల 29 వ తేదీన ఉద్యోగ విరమణ చేసిన డాక్టర్ కళావతి భాయి సేవలు ప్రశంసనీయమని ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, ఖమ్మం జిల్లా డిఎం ఎచ్ ఓ. డాక్టర్ రామారావు లు అన్నారు. శనివారం ఆర్ ఎం వో డాక్టర్ కళావతి బాయి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమె ఖమ్మం జిల్లాకు అందించిన సేవలను వారు కొనియాడారు. పలు విభాగాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఆమె సేవలను ఆదర్శంగా తీసుకునేవిధ%శీ%గా కృషి చేయాలన్నారు.ఈ మేరకు ఈ మేరకు డాక్టర్ కళావతి బాయ్ కి షాలువాతో ఘనంగా సత్కరించారు. సతరించిన వారిలో డా. కొండల్ రావు, డా. పాపలాల్, డా. జయకుమార్, డా. భాస్కర నాయక్, డా. ఎల్ కిరణ్ కుమార్, డా. బి కిరణ్ కుమార్, డా. నెహురు, డా. మురళీధర్, డా. బిందు శ్రీ, డా. రవి తేజ, డా. రమేష్, డా. మోహన్ రావు, డా. లక్ష్మణ్ నాయక్, నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతకుమారి, ఏ. డి సంతోష్, నందగిరి శ్రీను, రవికిశోర్, కళావతి బాయ్ ఫ్యామిలీ మెంబెర్స్, డిఎం ఎచ్ ఓ స్టాఫ్, జిజిఎచ్ స్టాఫ్, డాక్టర్ బి చందునాయక్ ప్రోగ్రామ్ ఆఫీసర్, జె. నవీన్ కుమార్ గణాంక అధికారి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కార్యాలయం ఐ డి ఓ సి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లా పిహెచ్ సి, సిబ్బంది, ఖమ్మం జిల్లాలోని వివిద పిహెచ్ సి ల సిబ్బంది తదితరులున్నారు.



# చిన్న మండవగ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మరీదు రామకృష్ణ గౌడ్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈ కార్యక్రమంలో... మండల కాంగ్రెస్ నాయకులు చిన్న మండవ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్స్ గానీ వెంకట రాములు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామకూరి రామారావు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖిల్లా బజార్ వాసి అత్యవసర వైద్య చికిత్సకు రూ.2.50లక్షల ఎల్ వోసీ మంజూరు పత్రం అందజేసిన ఎంపీ రఘురాం రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం: నగరంలోని ఖిల్లా బజార్ కు చెందిన మహమ్మద్ రజియా.. మూత్రపిండాల వ్యాధి అత్యవసర వైద్య చికిత్స కోసం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.2.50 లక్షల ఎల్ఓసి మంజూరు చేసింది. ఈ మేరకు బాధితురాలి కుమార్తెకు.. శనివారం తన నివాసంలో ఎంపీ రఘురాం రెడ్డి ఎల్ఓసి మంజూరు పత్రం అందజేశారు. నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( నిమ్స్)లో అత్యవసర వైద్య చికిత్స విజయవంతం కావాలని, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. తమ పరిస్థితి తెలుసుకొని.. వెంటనే ఎల్ఓసి మంజూరు చేయించి, ఆర్థికంగా అండగా నిలిచి, ఆరోగ్య భరోసానిచ్చిన ఎంపీ రఘురాం రెడ్డికి బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు మియా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవ కోసం - మీ గ్రామాభివృద్ధి కోసం - సర్పంచ్‌గా పోటిచేస్తా. హన్మంత్ రావ్ పాటిల్..

**నవంబర్ (29) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.**



తెలంగాణా యువ నాయకుడు ,బి సి ముద్దు బిడ్డ ...హన్మంత్ రావు మన గ్రామం కోసం సర్పంచుగా నమినషన్
వేస్తునాడు ,రాజకియగా పట్టు ఉండి ,అనుబవంతో గ్రామం అభివృది కోసం , అన్ని విదాలుగా తోడుపడుతూ ఉంటా ... నిజాయితిగా ఓటే వేసి గెలుపు కోసం, యువతరం ,పెద్ద వాళ్ళు , ఆలోచనతో మీ ఓటును వృదాచేయకుండా,నాకు ఓటు వేసి గెలిపిస్తారని కోరుకొంటున్న,
గ్రామ యూవత నా తోటి మిత్రులు బంధువులు కార్య కర్తలకు ,నాయకులకు ప్రతి ఒకరు కూడా అలోచించి నాకు ఓటు వేస్తారని కోరుకొంటున్న...మీ తో పుట్టి , మీ అందరితో పెరిగిన వన్ని , నాగురించి అందరికి తెలిసిందే,మీ చేతుల నుండి గెలవాలని , మీ అందరిలో నేను ఉండాలని కోరుకోతున్న ,మరోసారి ఆలోచించడి ...మీ ఓటు మరియు మీ కుటుంబ సభ్యులు ఓటు వేసి గాలిపిస్తారని కోరుకుంటున్న..

## చిన్న మండవ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పర్స రామచంద్రరావు



**సి.కె న్యూస్, చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్న మండవ గ్రామ సిపిఐ పార్టీ సర్పంచ్ గా నామినేషన్ దాఖలు వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ప్రజల వెంట ఉంటూ, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ మంగమ్మ



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్)నవంబర్ 29,**
ఇల్లెందు మండలం సుభాష్ నగర్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ కనిపించకుండా పోయారు. దీంతో కుటుంబ సభ్యులు ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శనివారం ఇల్లెందు సిఐ తాటిపాముల సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం...ఇల్లెందు మండలం సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ గత రాత్రి నుండి కనబడడం లేదని, ఆమె భర్త వల్లాల నరసయ్య, కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మండలాధ్యక్షుడు శీలం రమేశ్, పలువురు నాయకులు వల్లాల మంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో, ఆర్డీఓ ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం

**నవంబర్ 29 సీ కే న్యూస్ చేగుంట** :తెలంగాణలో త్వరలో జరగబోయే సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికల నేపథ్యంలో చేగుంట స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తో తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు. నామినేషన్ పత్రాల పై అభ్యర్థుల సందేహాలను నివృత్తి చేస్తూ అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగడానికి క్లస్టర్ వారిగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో పత్రాలను స్వీకరించాలని అన్నారు. పోలింగ్ బూత్ లలో ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, వయసు పై బడిన వారు, దివ్యంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించడానికి, ఎలాంటి అవాంఛనీయ, అసాంఘిక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలు శాంతి పూర్వకంగా నిర్వహించడానికి నాయకులు, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని ఆర్డీఓ జయచంద్రా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్న రెడ్డి తహసీల్దార్ శివప్రసాద్, ఆర్.ఐ, వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్ గారు



**హనుమకొండ జిల్లా నవంబర్ (29) సి కె న్యూస్**
శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి గారు
కేసీఆర్ పోరాటం వలనే తెలంగాణ వచ్చింది
రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు గారు
60 ఏండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన మహనీయుడు కేసీఆర్ గారు
ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు
ఉద్యమ నేత కేసీఆర్ గారు 2009 ఆమరణ దీక్షను పురస్కరించుకొని, హనుమకొండ లోని నక్కలగుట్ట వద్ద ఉన్న కాళోజీ విగ్రహం వద్ద దీక్షా దివస్ కార్యక్రమాన్ని శనివారం రోజున నిర్వహించారు.
మొదట తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి, నివాళు లు అర్పించారు.
తెలంగాణ అమర వీరుల స్థూపానికి పూలమాల వేసి ఘన నివాళులు తెలిపారు.
తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం కాళోజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.
శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి గారు మాట్లాడుతూ...
తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన వీరుడు కేసీఆర్ గారు.
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యం 14 ఏండ్లు అకుంఠిత దీక్ష ఉద్యమాన్ని నడిపిన నాయకుడు కేసీఆర్ గారు.
తెలంగాణ అణువణువూ తెలిసి, ప్రజల గోసలను ప్రపంచానికి తెలిపి, స్వరాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసీఆర్గారు
4 కోట్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన కారణజన్ముడు కేసీఆర్ గారు
తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఉద్యమం ద్వారా భావజాల వ్యాప్తి చేసి, సకల జనులను ఏకం చేసి... ఉద్యమాన్ని స్వరాష్ట్ర ఏర్పాటు తీరానికి చేర్చిన గొప్ప దార్శనికుడు కేసీఆర్ గారని వివరించారు.
తెలంగాణకు 60 ఏండ్లలో జరిగిన వివక్షతను, అన్యాయాన్ని ప్రజలకు తెలిసేలా చేసి, నాటి పాలకుల మెడలు వంచి తెలంగాణను కొట్లాడి సాధించిన నేత కేసీఆర్ గారు
రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంత రావు గారు...
కేసీఆర్ పోరాటం వలనే తెలంగాణ వచ్చింది.
కేసీఆర్ గారి ఉద్యమ ప్రస్థానంలో 2001 నుంచి నేటి వరకు కొనసాగాను.
నాడు 2009 కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు బయలుదేరిన నాడు వెంట ఉన్నాం.
కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు తెలంగాణ ప్రజలందరు రోడ్ల పైకి వచ్చారు, కేసీఆర్ గారి అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ తెలంగాణ సమాజం ఉద్యమాన్ని వారి భుజాల మీద వేసుకుంది.
కేసీఆర్ గారిని అరెస్ట్ చేసి అక్రమంగా కరీంనగర్ నుంచి ఖమ్మం జైలుకు తరలించారు.
కేసీఆర్ గారి ఆమరణ నిరాహార దీక్షపై సైతం కుట్రలు చేశారు.
11 రోజులు పాటు ప్రాణాలకు తెగించి, చావు నోట్లో తలకాయపెట్టి తెలంగాణ సాధించారు.
నాటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి కేసీఆర్ గారు తెలంగాణను సాధించారు
14 ఏండ్ల పోరాటం, 10 ఏండ్ల పాలనలో తెలంగాణను దేశంలోనే నెంబర్ 1గా నిలిపిన ఉద్యమ నేత, బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్ గారని వివరించారు.
ఇప్పుడు అధికారంలో ఉన్న వారికి తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టడం లేదు. ప్రశ్నించే వారిని బెదిరిస్తున్నారు.
ప్రజలకు ఏం చేయలేని పాలకులకు నిదర్శనం నేటి కాంగ్రెస్ సర్కారు.
ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గారు మాట్లాడుతూ...
తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసిన నేత కేసీఆర్ గారు
14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం చేసి తెలంగాణను కొట్లాడి తెచ్చిన ఉద్యమనేత కేసీఆర్ గారు
10 ఏండ్ల కేసీఆర్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందించిన ఘనత కేసీఆర్ గారు
కేసీఆర్ గారి ఆమరణ నిరాహార దీక్ష, 11 రోజుల ఉధృత ఉద్యమ ఫలితమే డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన
కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే రణ నినాదంతో తెలంగాణ స్వరాష్ట్ర ఏర్పాటునకు ఉద్యమించిన పోరుపతాకం కేసీఆర్ గారు...
ఉద్యమకారుల బలిదానాలు, తెలంగాణ సకల జనుల ప్రజానీక పోరాట ఫలితమే తెలంగాణ స్వరాష్ట్రం
సకల జనులు, సబ్బండ వర్గాలను కదిలించి, ఉద్యమ కదనరంగాన నిలిపిన నేత, ఉద్యమ శిఖరం కేసీఆర్ గారు
అలుపెరగని పోరాటం చేసి సాధించిన తెలంగాణను, కేసీఆర్గారు దేశంలోనే గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దిన గొప్ప పాలకుడు కేసీఆర్
2 ఏండ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తెలంగాణ సమాజాన్ని అన్ని రకాల ఇబ్బందులకు గురి చేసింది.
కేసీఆర్ గారి హయాంలో పాలన వికాసం జరిగితే... నేడు కాంగ్రెస్ హయాంలో పరిపాలన విధ్వంసం జరుగుతోంది
ప్రశ్నించే శక్తులను కేసుల పాలు చేసి బెదిరిస్తున్నారు...
బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో గులాబీ శ్రేణులు తెలంగాణ ప్రజల పక్షాన రానున్న రోజుల్లో పోరాడుతాం.
కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, వొడితల సతీష్ బాబు, మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, లింగంపెల్లి కిషన్ రెడ్డి, మర్రి యాదవ రెడ్డి, ఎల్లావుల లలీతా యాదవ్, గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు సోదా కిరణ్, బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, బోయినపల్లి రంజిత్ రావు, ఇమ్మడి లోహితా రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు జనార్ధన్ గౌడ్, రవీందర్ రావు, నాయిమొద్దీన్, పులి రజినీకాంత్, రజినీకుమార్, హరి రమాదేవి, దూలం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులలో స్థానికులకే అవకాశం ఇవ్వాలి



### వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్

**నక్కపల్లి, నవంబర్ (29) సి కె న్యూస్** : అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం లో ఏర్పాటు కాబోతున్న అర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ నిర్మాణపు పనులలో స్థానికులకే అవకాశం ఇవ్వాలని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక వైయస్సార్ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కోసం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా అధికారులు, స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, ప్రభుత్వ పెద్దలు, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులకు అనేక హామీలు ఇచ్చారన్నారు.స్టీల్ ప్లాంట్లో భూములు కోల్పోయిన అమలాపురం, పాటిమీద, మూలపర, తమ్మయ్య పేట, తుమ్మల పేట, చందనాడ తదితర గ్రామాల ప్రజలకు స్టీల్ ప్లాంట్ పరిశ్రమ వల్ల ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి చెందుతారని, ప్రతి ఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పడంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించారన్నారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం భూములు ఇచ్చిన రైతులను మోసం చేస్తుందన్నారు. భూ సేకరణ చట్ట ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు పూర్తిస్థాయి పరిహారం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ చెల్లించకుండా పనులు ప్రారంభించడం సరైనది కాదన్నారు.18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించవలసిందేనని వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ యాజమాన్యం, కూటమి ప్రభుత్వం భూములు కోల్పోయిన రైతులకు, కార్మికులకు, వ్యవసాయ కూలీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు కాకుండా స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ఇతర ప్రాంతాల వారికి అప్పజెప్పాలని చూడడం అన్యాయం అన్నారు. ఎక్కడో హైదరాబాద్ లో ఉండి టెండర్లు వేయడం విరమించకోవాలని తెలిపారు. ఈ సమావేశంలోవైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, పొడగట్ల పాపారావు, సూరకాసుల గోవిందు, తల్లా భార్గవ్, తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## మరో 20 వేల ఎకరాలకు భూ సేకరణ

: అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ భూసేకరణ తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ వంటి వాటికి భూములు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రెండో దశ భూసేకరణకు సంబంధించి చర్చించారు. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది రాష్ట్ర మంత్రివర్గం. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలు సేకరించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ చేపట్టే గ్రామాలను మంత్రివర్గం పరిశీలించినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడానికి రెండోదశ భూసమీకరణ తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం (నవంబర్ 27) అన్నారు. రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న సంస్థలకు భూములు లేవని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ, రైల్వేస్టేషన్ నిర్మించేందుకు కూడా భూములు అవసరమని చెప్పారు. ఇవన్నీ వస్తేనే అమరావతి ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో రెండో దశ భూసేకరణ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు తీసుకుంది. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చే ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ భూమితో కలిపి రెండో దశలో 20 వేల ఎకరాల భూమిని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో భూసేకరణతో పాటు దాదాపు 25కుపైగా అజెండా అంశాలపై చర్చించారు. ఈ కేబినెట్ సమావేశంలో భూసేకరణ చేయబోయే ప్రాంతాలను పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎంద్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి వంటి ప్రాంతాలను పరిశీలించినట్లు తెలుస్తోంది. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్యం, అభ్యంతరాలు వంటి అంశాలపై అధికారులు నివేదికలు సమర్పించినట్లు చెబుతున్నారు. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు , వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, ఎంద్రాయిలో 2,166 ఎకరాలు సేకరించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది. రైతుల వద్ద నుంచి సేకరించిన భూమితో పాటు ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని సమాచారం. త్వరలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పటికే అమరావతి నిర్మాణానికి మొదటి విడతలో రైతుల నుంచి 34,000 ఎకరాలు సమీకరించారు. ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటికి అదనంగా 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం సీఆర్డీఏకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. అంటే.. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి మొత్తం దాదాపు 70,0 00 ఎకరాల భూమి సిద్ధమవుతోందన్నమాట. కాగా, రాజధాని రైతులతో గురువారం సచివాలంలో సమావేశమయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రెండున్నర గంటల పాటు సాగిన మీటింగ్‌లో రాజధాని అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. రైతులు సహకరించకపోతే.. అమరావతి ఒక మున్సిపాలిటీగా మిగిలిపోతుందని అన్నారు. ప్రతి చిన్న విషయానికి సోషల్ మీడియాకు ఎక్కి రచ్చ చేయొద్దని, అంతర్గత విభేదాలతో సమస్యను పెద్దది చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. అమరావతి రైతుల్లో జేఏసీలు ఎక్కువగా ఉన్నాయని.. అందులో ఐకమత్యం లేదన్నారు. అందరూ ఒకేతాటిపై నిలబడి అమరావతి అభివృద్ధి కమిటీగా ఏర్పడాలని చంద్రబాబు సూచించారు.


## ఆ మూడు ఆస్పత్రులకు మంచి రోజులు

ప్రజారోగ్యం, ఆసుపత్రుల అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా మూడు ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయించింది. పిఠాపురం, మంగళగిరి, చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఏపీ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి 22 కోట్ల 74 లక్షల రూపాయలు అదనపు నిధులు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి నుంచి దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ప్రజారోగ్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కీలక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతుల కల్పన, అధునాతన వైద్య చికిత్సలు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మూడు నియోజకవర్గాలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రాష్ట్రంలోని మూడు ఏరియా ఆస్పత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు కేటాయించింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి ఏపీ ప్రభుత్వం ఈ మేరకు రూ. 22.74 కోట్లు అదనపు నిధులు కేటాయించింది. మంగళగిరి. పిఠాపురం ఏరియా ఆస్పత్రి , చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధి కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు ఏపీ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు మంగళగిరి ఏరియా ఆస్పత్రి సామర్థ్యం ప్రస్తుతం 30 పడకలు మాత్రమే. ప్రజా అవసరాల నేపథ్యంలో ఈ ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని.. ఈ ఆస్పత్రికి అదనంగా 73 పోస్టులు కేటాయించాలని నిర్ణయించారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా అదనపు పడకలు, అదనపు పోస్టుల కోసం రూ. 52.20 కోట్లు కూడా కేటాయించారు. అలాగే మంగళగిరి ఏరియా ఆస్పత్రిని చినకాకాని వద్ద ఉన్న వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలంలో నిర్మించాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనం పాడవటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు మంత్రి నారా లోకేష్ మంగళగిరి ఏరియా ఆస్పత్రి నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ ఆస్పత్రిని కార్పొరేట్ వసతులతో నిర్మించాలని.. అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఇప్పటికే సూచనలు చేశారు. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్.. రెండు అంతస్తులో నిర్మిస్తున్నారు. రోగులకు ఉపయోగపడేలా ఆస్పత్రిలో లిఫ్ట్ ఏర్పాటు చేయనున్నారు. విశాలమైన పార్కింగ్ స్థలం కేటాయించనున్నారు. ఈ ఏరియా ఆస్పత్రికి మంగళగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి చికిత్స కోసం ప్రజలు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రోగులతో పాటుగా వారి బంధువుల కూడా అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాట్లు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనితో పాటుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం ఏరియా ఆస్పత్రికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

## మారనున్న సింహాచలం రూపురేఖలు

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన జరిగింది. నాల్కో సంస్థ సీఎస్ఆర్ కింద్ ఇచ్చిన రూ. 1.58 కోట్ల నిధులతో చేపట్టిన షెడ్లకు శంఖుస్థాపన చేశారు. ఇక కోల్‌కతాకు చెందిన ఓ భక్తుడు ఇచ్చిన రూ. 45 లక్షల విరాళంతో తొలిపావంచా వద్ద నిర్మించనున్న షెడ్డుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. అంతేకాకుండా రూ. 3 కోట్లతో నిర్మించిన టీఎంఎస్ షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచల ఆలయ ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు. రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల్లో ఒకటిగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం వెలుగొందుతోంది. విశాఖపట్నం జిల్లాలో కొలువై ఉన్న సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఆయితే ప్రస్తుతం ఈ ప్రసిద్ధ ఆలయం రూపురేఖలు మారుతున్నాయి. భక్తులు ఇచ్చిన విరాళాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి.. రూ. 3 కోట్లు వెచ్చించి సింహగిరిపై టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు నిర్మించారు. కాగా, ఈ టీఎంఎస్ షెడ్డు ప్రారంభోత్సవం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి గణబాబు పాల్గొన్నారు.

# కూటమి చేతికి మండలి



వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. వారి రాజీనామాలు విషయంలో కోర్టు నాలుగు వారాల పాటు గడువు విధించింది. జయ మంగళం వెంకట్రమణ కోర్టును ఆశ్రయించడంతో ఈ మేరకు తీర్పు వచ్చింది. దీంతో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం శాసనమండలి చైర్మన్ పై ఏర్పడింది. గత ఏడాది కాలంగా ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం నలుగుతూనే ఉంది. వైసీపీ రాజకీయ అవసరాల కోసం శాసనమండలి అవసరం. చైర్మన్ మోసేన్ రాజు ఆ పార్టీకి చెందిన నేత కావడంతో హై కమాండ్ నుంచి ఇంతవరకు ఎమ్మెల్సీల రాజీనామా పై ఆదేశాలు రాలేదు. దీంతో చైర్మన్ సైతం ఆ రాజీనామాలను ఆమోదించలేదు. అయితే ఇదే శాసనమండలిని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. ఇప్పుడు అదే శాసనమండలి ఆయనకు అక్కరకు వస్తోంది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళ వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జాకీయా ఖానం తదితర ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. అయితే రాజీనామా ఆమోదానికి నోచుకోకపోవడంతో వారు తమకు నచ్చిన కూటమి పార్టీల్లో చేరారు. అయితే ఇందులో జనసేనలో చేరిన జయ మంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించారు. నాలుగు వారాల్లో ఒక నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. అయితే రాజీనామాలను ఆమోదించిన మరుక్షణం మరికొంతమంది రాజీనామా చేసే అవకాశం ఉంది. అదే జరిగితే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గిపోయినట్టేఇదే శాసనమండలిని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 151 సీట్లతో ఘనవిజయం సాధించింది. అయితే అప్పటికే తెలుగుదేశం పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. ఆ పార్టీ నేత మండలి చైర్మన్ గా ఉండేవారు. కీలక బిల్లులతో పాటు వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలకు శాసనమండలిలో తెలుగుదేశం పార్టీ అభ్యంతరాలు చెప్పేది. బిల్లులను అడ్డగించేది. దీంతో జగన్మోహన్ రెడ్డి ఏకంగా శాసనమండలిని రద్దు చేయాలని కోరుతూ కేంద్రానికి నివేదిక ఇచ్చారు. అయితే అప్పట్లో కేంద్రం దీనికి సమతం తెలపలేదు. అప్పట్లో కేంద్రం అనుమతి ఇచ్చి ఉంటే ఇప్పటికే రద్దు జాబితాలో శాసనమండలి చేరిపోయేది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమికి అనుకూలంగా పనిచేసారని రఘురాజు అనే వైసిపి ఎమ్మెల్సీ పై వేటు వేశారు

చైర్మన్ మోసేన్ రాజు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా ఉన్న రఘురాజు పై వేటు పడడంతో ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికకు సిద్ధపడింది. కానీ కోర్టు స్టే విధించడంతో ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. అయితే స్వయంగా ఎమ్మెల్సీలు రాజీనామా చేస్తే మాత్రం చైర్మన్ ఆమోదం తెలపడం లేదు. అయితే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించడంతో.. కోర్టు ఇచ్చే ఆదేశాలు కీలకంగా మారనున్నాయి. ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం తెలిపితే మాత్రం శాసనమండలిలో మిగతా ఎమ్మెల్సీలు సైతం రాజీనామా బాటకు అవకాశం ఉంది. అదే జరిగితే శాసనమండలి సైతం టిడిపి కూటమికి చిక్కినట్టే.

# తిరుమలలో ఏం జరుగుతోంది..

ఆ రెండు కేసులు ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తున్నాయ్. కోట్లాది మంది భక్తుల విశ్వాసం..భక్తుల కొంగుబంగారంగా ఉన్న తిరుమల శ్రీవారి..కొండ చుట్టూ తిరుగుతున్న ఆ రెండు ఇష్యూస్‌పై రచ్చ కంటిన్యూ అవుతోంది. పరకామణి చోరీ కేసు అయితే బిగ్ టర్న్ తీసుకుంది. పరకామణి చోరీ కేసులో నిందితులను ఎప్పుడో గుర్తించారు. అతడి ఆస్తులపై దర్యాప్తు నడుస్తోంది. కీలక సాక్షిగా ఉన్న సతీష్‌కుమార్ అనే అధికారి అనుమానాస్పద మృతి చెందడంతో పరకామని కేసు క్లైమాక్స్‌లో బిగ్ టర్న్ తీసుకున్నట్లు అయ్యింది. ఇక హుండీ చోరీ కేసులో టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరెడ్డి, టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ విచారించింది. ప్రశ్నలు వేసి ఏం జరిగిందనే దానిపై ఆరా తీసింది. పరకామణి చోరీ చేసిన రవికుమార్ ఆస్తుల జప్తులో ఏం జరిగింది.? ఎంత చోరీ జరిగితే..ఎన్ని ఆస్తులు జప్తు చేశారు.? రాజీ కుదర్చిందెవరు.? ఎవరి ఒత్తిడి వల్ల ఇదంతా చేశారని.? ఆరా తీస్తుంది సీఐడీ. నిందితులతో భూమన, ధర్మారెడ్డి, వైవీసుబ్బారెడ్డికి ఉన్న లింకులపై కూపీ లాగుతోంది. ఈ క్రమంలోనే సంచలనం సృష్టించిన టీటీడీ పరకామణి కేసులో దర్యాప్తును స్పీడప్ చేశారు సీఐడీ అధికారులు. టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ మూడుసార్లు ప్రశ్నించిందిపరకామణిలో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని కాపాడేందుకు గత ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తులే దగ్గరుండి వ్యవహారాన్ని నడిపించారని, చివరకు కేసు పెట్టినా కూడా లోక్ అదాలత్‌లో కొట్టేసేలా ఒత్తిడి తెచ్చారని ఆరోపణలున్నాయి. ఇదంతా జరగడానికి కోట్లు చేతులు మారాయనే అభియోగాలు లేకపోలేదు. ఈ క్రమంలో అన్ని కోణాల్లో దర్యాప్తు అధికారులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసు అతిపెద్ద చిక్కుముడిగా మారింది. కీలక సాక్షి లేటెస్ట్‌గా మృతి చెందడంతో కేసు మరింత జఠిలం అవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయ్. పరకామణి కేసులో కూడా మరోసారి వైవీ సుబ్బారెడ్డికి సీఐడీ నుంచి పిలుపురావడం రకరకాల చర్చకు దారితీస్తోంది. ఇక తిరుమల కల్తీ నెయ్యి కేసు కూడా కొత్త టర్న్ తీసుకుంటోంది. సుప్రీం ఆదేశాలతో ఏర్పాటైన స్పెషల్ సిట్..ఇప్పటికే టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని విచారించింది. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నను అరెస్ట్ చేసింది. లేటెస్ట్‌గా వైవీ సుబ్బారెడ్డిని కూడా హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో ప్రశ్నించింది స్పెషల్ సిట్ టీమ్. అయితే 2019 నుంచి 2014 వరకు జరిగిన నెయ్యి సరఫరాపై మాత్రమే ఎందుకు విచారణ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు వైవీ సుబ్బారెడ్డిపదేళ్లలో నెయ్యి సప్లైపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. లడ్డూ ఆరోపణలపై పాలీ గ్రాఫ్ పరీక్షకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన సుబ్బారెడ్డి..రాజకీయాలకు ఆలయాలను వాడుకుంటున్నారని ఆరోపించారు. స్వామివారి లడ్డూ ప్రసాద విషయంలో తనపై విషప్రచారం చేస్తున్నారని..కల్తీ నెయ్యి వ్యవహారంలో లైడిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమని అంటున్నారు వైవీ సుబ్బారెడ్డి. తనకు కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఉండగా..నెయ్యిలో అవినీతి ఎందుకు చేస్తానని ప్రశ్నిస్తున్నారు. పరకామణి విషయంలో ఏం జరిగిందో తనకు తెలియదంటున్న వైవీ సుబ్బారెడ్డి..శ్రీవారి సేవలో నీతి నిజాయితీతో పనిచేశానని చెప్తున్నారు. అటు దర్యాప్తు సంస్థల విచారణ కొనసాగుతుండగానే..ఏపీ ప్రభుత్వం మాత్రం నిందితుల పట్ల కఠినంగా ఉంటామని తేల్చి చెబుతోంది. తప్పుచేసిన వారిని శ్రీవారు వదిలిపెట్టరని..శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరిస్తోంది. అయితే కల్తీ నెయ్యి కేసులో సిట్..పరకామణి కేసులో సీఐడీ దర్యాప్తు స్పీడప్ అవడం

ఉత్కంఠ రేపుతోంది. ఓవైపు విచారణ కొనసాగుతుండగానే..ఓవైపు కల్తీ నెయ్యి..ఇంకోవైపు పరకామణి వ్యవహారంపై.. కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది. సమయం, సందర్భం దొరికినప్పుడల్లా కూటమి లీడర్లు రియాక్ట్ అవడం..తామేం తప్పు చేయలేదని వైసీసీ లీడర్లు వివరణ ఇచ్చుకుంటుండం..హాట్ టాపిక్‌గా నడుస్తోంది. పరకామణి కేసుతో పాటుకల్తీ నెయ్యి ఇష్యూలో కూడా వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఇద్దరు విచారణను ఫేస్ చేస్తుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. భూమన కరుణాకరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి చుట్టూ ఈ రెండు కేసుల విచారణ కొనసాగుతుండటం బర్నింగ్ టాపిక్ అవుతోంది. అయితే ఈ ముగ్గురు వైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. భూమన వైఎస్సార్ నుంచి జగన్ వరకు వాళ్ల ఫ్యామిలీ వెంట నడిచిన నేత. ఇక ధర్మారెడ్డి వైసీపీ హయాంలో టీటీడీలో అన్నీ తానై వ్యవహరించారు. ఈ ముగ్గురిని కార్నర్ చేసి..జగన్‌ను రాజకీయంగా వీక్ చేయాలని కూటమి కుట్ర చేస్తోందని ఆరోపిస్తోంది వైసీపీ. పరకామణి కేసు..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో కన్‌క్లూజన్ ఎప్పుడో వేచి చూడాలి మరి

# 3 లక్షల కోట్లు దాటిన వైజాగ్ డేటా సెంటర్

ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ల హబ్గా రూపుదిద్దుకుంటోంది. టెక్ దిగ్గజాలు, ప్రపంచ స్థాయి సంస్థలు ఇక్కడ డేటా సెంటర్ల ఏర్పాటుకు క్యూ కట్టడంతో, మొత్తం పెట్టుబడులు ఏకంగా రూ. 3 లక్షల కోట్లకు పైగా చేరినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ పెట్టుబడుల సునామీకి ఊతం ఇస్తూ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో భారీ అడుగు వేసింది. రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ , డిజిటల్ రియాల్టీ వంటి సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటైన 'డిజిటల్ కనెక్షన్' విశాఖలో ఒక గిగావాట్ సామర్థ్యం గల అత్యాధునిక ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించనుంది. ఈ ప్రాజెక్టు కోసం రిలయన్స్ జాయింట్ వెంచర్ సుమారు రూ. 98,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనుంది. 1,000 మెగావాట్ల హైపర్‌స్కేల్ ఏఐ డేటా సెంటర్. సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో దీనిని ఏర్పాటు చేయనున్నారు.

2030 నాటికి ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా. రిలయన్స్‌తో పాటు ఇప్పటికే ప్రపంచ దిగ్గజ సంస్థలు విశాఖలో భారీ పెట్టుబడులు ప్రకటించాయి. దాదాపు రూ. 1.35 లక్షల కోట్లకు పైగా పెట్టుబడితో 1 %+ఔ% సామర్థ్యం గల ఏఐ డేటా సెంటర్. రూ. 1.10 లక్షల కోట్లతో డేటా సెంటర్ల నిర్మాణం. రూ. 16,000 కోట్ల పెట్టుబడితో 550 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్ల కాంప్లెక్స్. సబ్‌సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిఫీతో కలిసి 500 మెగావాట్ల

ఏఐ డేటా సెంటర్ (రూ. 15,266 కోట్లు)మొత్తంగా, రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి 6,000 మెగావాట్ల డేటా సెంటర్‌ల సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 3.65 గిగావాట్లకు పైగా ఒప్పందాలు కుదిరాయి. ఈ భారీ పెట్టుబడులతో విశాఖపట్నం రానున్న రోజుల్లో భారతదేశ 'డేటా రాజధాని'గా అవతరించడం ఖాయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీని ద్వారా వేల సంఖ్యలో కొత్త ఉద్యోగాలు, నూతన సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్రంగా వైజాగ్ మారనుంది.

# అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం ఆయనకు అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలుగా మారే అవకాశాలున్నాయి. నిధుల కొరతతో పాటు సంక్షేమాన్ని అమలు చేయడం కత్తిమీద సాముగా మారింది. ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలను తిప్పికొట్టాలన్న ప్రయత్నంలో ఆయన ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పేశారు. మహిళలకు నెలకు పదిహేను వందల రూపాయలు ఆడబిడ్డ పథకం కింద.. నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీని ప్రతిపక్ష వైసీపీ పదే పదే గుర్తు చేస్తుంది. రెండు పథకాలు అమలు చేయాలంటే అంత సులువు కాదు. ఆడబిడ్డ పథకం అమలు చేయాలంటే ప్రభుత్వానికి చెందిన ఆస్తులు అమ్మాల్సిందేనని

అచ్చెన్నాయుడు గతంలో చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాలి. అర్హులు ఎందరు? ఎవరికి ఇస్తారన్న దానిపై పథకం క్లిక్ అయ్యేది ఆధారపడి ఉంటుంది. ఏదో కొందరికి ఇచ్చామని మమ అనిపించడానికి వీలులేదు. మహిళల్లో ఒకరికి వచ్చి పది మందికి పథకం రాకపోతే ఇరవై మంది వ్యతిరేకమవుతారు. నిరుద్యోగ భృతి కూడా అంతే. అది అమలుకు సాధ్యమయ్యే హామీ కాదు. నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేల రూపాయలు ఇవ్వాలంటే ఖజానా సరిపోదు. అందుకే చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. గతంలో సంక్షేమంపై చంద్రబాబు ఎన్నడూ ఇలా టెన్షన్ పడలేదు. ఆయన దృష్టంతా అభివృద్ధిపైనే ఉంది. గత ప్రభుత్వం అప్పులు చేసిందని, విధ్వంసం నుంచి బయటపడేస్తున్నామని చెప్పాలనుకున్నా కుదిరే పని కాదు. ఎందుకంటే ఇప్పటికే రెండేళ్ల సమయం పూర్తయింది. ప్రస్తుతం గ్రౌండ్ చేసిన హామీలను అమలు చేయడానికే అప్పులు చేయాల్సి వస్తుంది. ప్రతి నెల అప్పుల కోసం ఢిల్లీ వైపు చూడాల్సి వస్తుంది. మరొకవైపు రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం వంటివి కూడా సవాలుగా మారుతున్న సమయంలో చంద్రబాబు నాయుడు ఈ రెండు పథకాలను అమలు చేయడానికి అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి తలకిందులు తపస్సు చేసినా సాధ్యం కాదన్నది ప్రతిపక్షం ఆలోచన. అందుకే ఆరెండింటిపైనే ఎక్కువగా విమర్శలు చేస్తున్నారు. మరి చంద్రబాబు ఈ రెండు పథకాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి





# రాజకీయ అనైక్యతతోనే.. బ్రిటిష్ సామ్రాజ్య స్థాపన

## పోటీ పరీక్షల ప్రత్యేకం

## భారతదేశ చరిత్ర

1707లో ఔరంగజేబ్ మరణంతో మొగల్ సామ్రాజ్య వైభవం అంతమైంది. ఆ తర్వాత వచ్చిన మొగల్ చక్రవర్తులు బలహీనులు, అసమర్థులు కావడంతో ప్రధానమంత్రుల చేతిలో కీలుబొమ్మలుగా మారారు. దీంతో 18వ శతాబ్ద ప్రారంభంలో భారతదేశ రాజకీయాల్లో ముఖ్య మార్పులు చోటుచేసుకున్నాయి. మొగల్ గవర్నర్లు తిరుగుబాటు చేసి అనేక స్వతంత్ర రాజ్యాలు ఏర్పాటు చేశారు. భారతదేశంలో నెలకొన్న రాజకీయ అనైక్యత, అనిశ్చిత పరిస్థితులు ఆంగ్లేయులకు వరంగా మారాయి. ఒక్కొక్కటిగా రాజ్యాలను జయిస్తూ వచ్చిన ఆంగ్లేయులు భారతదేశంలో ఒక మహా సామ్రాజ్యాన్ని స్థాపించారు.

**కడపటి మొగల్ చక్రవర్తులు**

**బహదూర్ షా–I (1707–12)**

అసలు పేరు ముఅజ్జం. ఇతడినే షా ఆలం – I అని పిలుస్తారు. ఔరంగజేబ్ మరణానంతరం అతడి ముగ్గురు కుమారుల మధ్య వారసత్వ పోరు జరిగింది. ఇందులో షా ఆలం తన సోదరులైన ఆజం, కాంబక్షను చంపి అధికారం చేజిక్కించుకున్నాడు. ఇతడు తన తండ్రి ఔరంగజేబ్ కాలంలో తిరుగుబాటు చేసిన వర్గాలతో సత్సంబంధాలు నెలకొల్పాడు. సిక్కుల గురువు గోవింద్‌సింగ్‌ను మొగలుల సర్వీస్‌లోకి తీసుకోవడంతో సిక్కులు, మొగలులకు మధ్య ఉన్న వైరాన్ని తగ్గించాడు. కానీ తర్వాతి సిక్కుల నాయకుడు బందా బహదూర్ మొగలులపై తిరుగుబాటు చేయగా అతడిని ఓడించాడు. మొగలుల చెరలో ఉన్న శంభాజీ కొడుకు సాహును చెర నుంచి విడిపించాడు. బుందేల పాలకుడు ఛత్రసాల్, సిక్కుల పదో గురువు గురుగోవింద్ సింగ్, జాట్ల నాయకుడు ఛౌరమన్‌తో శాంతి, స్నేహ సంబంధాలు కొనసాగించాడు. ఆనాటి చరిత్రకారుడు కాఫీఖాన్ ఈ మొగల్ చక్రవర్తిని 'షాహిబేఖబరి' (నిర్లక్ష్యం వహించే రాజు) అని పిలిచాడు. షా ఆలం మరణానంతరం ఇతడి ముగ్గురు కుమారులు అంత్యక్రియలు చేయకుండా వారసత్వ పోరు జరిపారు. దీనిలో చివరికి జహందర్ షా గెలిచాడు.

**జహందర్ షా (1712–13)**

ఇతడి కాలంలో ప్రధానమంత్రి జుల్ఫికర్ ఖాన్ సర్వాధికారాలు చెలాయించాడు. ఈ కాలంలో రాజ్య పాలన పూర్తిగా గాడితప్పింది. రాజ్య ప్రతిష్ఠ అంతకంతకూ దిగజారిపోయింది. ఇతడి కాలంలోనే ఇజార వ్యవస్థను ప్రవేశపెట్టారు. ఇందులో భాగంగా భూమిశిస్తును మధ్యవర్తుల ద్వారా వసూలు చేసేవారు.

**ఫరూఖ్ సియార్ (1713–19)**

ఇతడు జహందర్ షా సోదరుడి కుమారుడు. సయ్యద్ సోదరుల సహకారంతో సింహాసనం అధిష్టించాడు. దీనికి కృతజ్ఞతగా చక్రవర్తి సయ్యద్ అబ్దుల్లా ఖాన్‌కు వజీర్, సయ్యద్ హుస్సేన్ అలీఖాన్‌కు సర్వసైన్యాధ్యక్షుడి పదవులు ఇచ్చాడు. తర్వాతి కాలంలో వీరికి చక్రవర్తితో సఖ్యత కుదరలేదు. ఫరూఖ్ సియార్‌ను సయ్యద్ సోదరులు చంపేశారు. ఇతడి మరణానంతరం రఫీ ఉద్దరత్‌ను చక్రవర్తిగా గుర్తించి సింహాసనం అధిష్టింపజేశారు. కానీ ఇతడు నాలుగు నెలల్లోనే చనిపోయాడు. ఇతడి తర్వాత రఫీ ఉద్దౌలాను షాజహాన్ %××% పేరుతో చక్రవర్తిగా చేశారు.

నోట్: ఫరూఖ్ సియార్ అనారోగ్యం బారిన పడినప్పుడు ఇంగ్లిష్ ఈస్టిండియా కంపెనీ ఒక వైద్య బృందాన్ని ఢిల్లీకి పంపించి వైద్యం అందించింది. దీనికి కృతజ్ఞతగా 1717లో చక్రవర్తి కంపెనీ కోసం ఒక ఫర్మానా జారీ చేశాడు. దీని ప్రకారం, కంపెనీ ఏడాదికి రూ.10 వేలు మొగల్ చక్రవర్తికి చెల్లించి బెంగాల్, దక్కన్, గుజరాత్ రాష్ట్రాల్లో సుంకాలు లేకుండా వ్యాపారం నిర్వహించుకోవచ్చు. దీన్ని ఈస్టిండియా కంపెనీ మాగ్నాకార్టాగా అభివర్ణిస్తారు.

**మహమ్మద్ షా (1719–48)**


ఇతడి అసలు పేరు రౌషన్ అక్తర్. మహమ్మద్ షా అనే బిరుదుతో సయ్యద్ సోదరులు ఇతడిని సింహాసనాన్ని అధిష్టింపజేశారు. చక్రవర్తి తల్లి, నిజాం ఉల్ ముల్క్, సాదత్ ఖాన్‌బీ ఇతిమద్ ఉద్దౌలా కూటమిగా ఏర్పడి సయ్యద్ సోదరులను హతమార్చారు.

మహమ్మద్ షా విలాసాలకు అలవాటుపడి పరిపాలనను గాలికి వదిలేశాడు. అంతఃపుర స్త్రీల సాంగత్యంలో గడిపేవాడు దీంతో రంగీలా (విలాస పురుషుడు)గా పేరుగాంచాడు. హిందూ, ముస్లిం సంప్రదాయాల సమ్మేళనంతో ప్రారంభమైన కథక్ నృత్యంలో ఈ చక్రవర్తి బహుప్రావీణ్యుడు. అంబర్ పాలకుడు సవాయ్ జైసింగ్ ఖగోళశాస్త్రానికి సంబంధించి జిజ్ మహమ్మద్ షాహిని రచించి చక్రవర్తికి అంకితమిచ్చాడు.

మహమ్మద్ షా కాలంలోనే మొగల్ సామ్రాజ్య విచ్ఛిన్నం వేగవంతమైంది. ఇద్దరు ప్రధాన అధికారులు రెండు స్వతంత్ర రాజ్యాలను స్థాపించారు. వారు:

**సాదత్‌ఖాన్:** మొగల్ అధికార గణంలోని ఇరానీ వర్గానికి నాయకుడు. వీరు ఇరాన్ నుంచి వలస వచ్చిన షియా మతానికి చెందినవారు. ఇతడు 1722లో అవధ్ రాజ్యాన్ని స్థాపించాడు. ప్రారంభంలో ఫైజాబాద్, తర్వాత లక్నో ఈ రాజ్యానికి రాజధానులు.

**నిజాం–ఉల్–ముల్క్:** అసలు పేరు మీర్ కమ్రుద్దీన్ ఖాన్. బిరుదులు అసఫ్ జా, చిన్ కులిచ్ ఖాన్. ఇతడు మొగల్ అధికార గణంలోని తురానీ వర్గ నాయకుడు. వీరు మధ్య ఆసియా నుంచి వలస వచ్చిన సున్నీ మతానికి చెందినవారు. 1724లో నిజాం–ఉల్–ముల్క్ తిరుగుబాటు చేసి దక్కన్‌లో నిజాం రాజ్యాన్ని స్థాపించాడు. ప్రారంభంలో ఈ రాజ్య రాజధాని ఔరంగాబాద్. ఆ తర్వాత రాజధానిని హైదరాబాద్‌కు మార్చారు.





**నాదిర్షా దండయాత్ర**

క్రీ.శ.1739లో ఇరాన్ నెపోలియన్‌గా ప్రసిద్ధిగాంచిన నాదిర్షా భారతదేశంపై దండెత్తాడు. కర్నాల్ వద్ద జరిగిన నామమాత్రపు యుద్ధంలో మహమ్మద్ షాను ఓడించి భారతదేశాన్ని దోచుకున్నాడు. కోహినూర్ వజ్రం, నెమలి సింహాసనంతో పాటు 70 కోట్ల సంపదను దోచుకెళ్లాడు. మహమ్మద్ షా నెమలి సింహాసనంపై కూర్చున్న చివరి మొగల్ చక్రవర్తి.

**అహమ్మద్ షా (1748–54)**

మహమ్మద్ షా మరణానంతరం అతడి కుమారుడు అహమ్మద్ షా రాజయ్యాడు. ఇతడి కాలంలో ప్రధానమంత్రి ఇమాద్–ఉల్–ముల్క్ సర్వాధికారాలు చెలాయించాడు. చక్రవర్తితో విభేదాలు రావడంతో కళ్లు పీకించి చెరసాలలో బంధించాడు. ఇతడి కాలంలోనే నాదిర్షా సేనాపతిగా పనిచేసిన, ఆఫ్ఘనిస్థాన్ పాలకుడైన అహమ్మద్ షా అబ్దాలీ దాడులు ప్రారంభమయ్యాయి. ఇతడు 1748 నుంచి 1767 మధ్య భారతదేశంపై ఎనిమిదిసార్లు దండెత్తాడు.

**ఆలంగీర్– II (1754–59)**

అసలు పేరు అజీజుద్దీన్. ఇతడు జహందర్ షా మనవడు. రెండో ఆలంగీర్ అనే బిరుదుతో పరిపాలన కొనసాగించాడు. (ఔరంగజేబ్‌ను ఆలంగీర్‌ఖిగా పిలుస్తారు). ఇతడి కాలంలో ఆర్థిక, సైనిక వ్యవస్థలు దిగజారిపోయాయి. జీతాలు కూడా చెల్లించలేని స్థితిలోకి వచ్చారు. ఆఫ్ఘనిస్థాన్ పాలకుడు అహమ్మద్ షా అబ్దాలీ ఢిల్లీపై దండెత్తి దోచుకున్నాడు. ప్రధానమంత్రి ఇమాద్–ఉల్–ముల్క్ ఆలంగీర్–II ను చంపి, మృతదేహాన్ని యమున నదిలో పడేశాడు.

**షా ఆలం–III (1759–1806)**

అసలు పేరు అలీగౌహర్. రెండో ఆలంగీర్ కుమారుడు. ఇతడు బిహార్‌లో పట్టాభిషిక్తుడు అయ్యాడు. కానీ ప్రధానమంత్రి ఇమాద్–ఉల్–ముల్క్ పట్ల భయంతో 12 ఏళ్లు ఢిల్లీలో అడుగుపెట్టకుండా అవధ్‌లో శరణార్థిగా గడిపాడు. ఇతడి కాలంలోనే మొహి–ఉల్–మిల్లత్ అనే యువరాజును షాజహాన్– III అనే బిరుదుతో సింహాసనంపై కూర్చోబెట్టి ప్రధానమంత్రి ఇమాద్ పరిపాలన గావించాడు.


ఇమాద్ మరణం తర్వాత 1772లో మహదాజి సింధియా అనే మరాఠా సర్దార్ సహకారంతో షా ఆలం–%××% ఢిల్లీకి వచ్చి సింహాసనం అధిష్టించాడు. 1803లో ఆంగ్లేయ సేనాని లార్డ్ లేక్ ఢిల్లీని ఆక్రమించి బ్రిటిష్ సామ్రాజ్యంలో విలీనం చేయడంతో మొగల్ పాలన అంతమైంది. షా ఆలం–II ఈస్టిండియా కంపెనీకి పెన్షనర్ అయ్యాడు. అనంతరం వచ్చిన మొగల్ చక్రవర్తులు ఆంగ్లేయులు ఇచ్చిన రాజభరణంతో జీవించారు.

**అక్బర్–II (1806–37)**

ఇతడికి ఆంగ్లేయులు ఏడాదికి 11,50,000 పెన్షన్ (రాజభరణం) ఇచ్చేవారు. ఇతడు సంఘ సంస్కర్త రామ్మోహన్ రాయ్‌కు 'రాజా' అనే బిరుదు ఇచ్చాడు. రామ్మోహన్ రాయ్ బ్రిటిషర్లు మొగల్ చక్రవర్తికి ఇచ్చే పెన్షన్ పెంపు గురించి చర్చించేందుకు ఇంగ్లండ్ వెళ్లాడు.

**బహదూర్ షా–II (1837–57)**

ఇతడు మొగల్ వంశంలో చివరి చక్రవర్తి. అబుల్ జాఫర్ అనే పేరుతో ఉర్దూలో కవితలు రచించాడు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటుకు నాయకత్వం వహించడంతో ఆంగ్లేయులు ఇతడిని బందీగా 1858లో బర్మాలోని రంగూన్‌కు పంపించారు. ఇతడు 1862లో రంగూన్‌లోనే మరణించడంతో అక్కడే సమాధి చేశారు. దీంతో మొగల్ వంశం సంపూర్ణంగా అంతమైంది.



# ఇవీ క్లోమ క్యాన్సర్ సంకేతాలే

తరచూ చూసేవే కావొచ్చు. అవి తీవ్ర సమస్యలేమీ కాకపోవచ్చు. అయినా కూడా కొన్నిసార్లు ప్రమాదకర జబ్బులకు సూచికలు కావొచ్చు. నడుం నొప్పి, అజీర్ణం అలాంటివే. వీటికి చాలావరకూ కండరాలు పట్టేయటం, జీవనశైలి మార్పులు, జీర్ణాశయంలోని ఆమ్లం గొంతులోకి ఎగదన్నుకు రావటం వంటివే కారణమవుతుంటాయి. అలాగని నిర్లక్ష్యం పనికిరాదు. కొన్నిసార్లు ఇవి క్లోమ (పాంక్రియాస్) క్యాన్సర్ లక్షణాలు కావొచ్చు. ముఖ్యంగా నడుం నొప్పి, అజీర్ణం అదేపనిగా, నెలలకొద్దీ విడవకుండా వేధిస్తుంటే అనుమానించటం మంచిది. కడుపు లోపల, జీర్ణాశయం వెనకాల క్లోమగ్రంథి దాగుంటుంది. ఇందులో కణితులు తలెత్తినా తొలిదశలో పెద్దగా లక్షణాలేవీ ఉండవు. కొన్నిసార్లు ఇది నడుంనొప్పి, అజీర్ణం వంటి అస్పష్ట లక్షణాలతోనూ బురిడీ కొట్టిస్తుంటుంది. దీంతో ఇతరత్రా సమస్యలుగా పొరపడుతుంటారు. ఇంతకీ క్లోమ క్యాన్సర్‌లో నడుంనొప్పి, అజీర్ణం ఎందుకు వస్తాయి? కణితి వృద్ధి చెందుతున్నకొద్దీ చుట్టుపక్కల నాడులను, కణజాలాలను నొక్కటం మొదలెడుతుంది. దీంతో కడుపు పైభాగంలో నిరంతరం నొప్పి కలుగుతుంటుంది. ఇది కొందరికి వీపునకూ విస్తరించొచ్చు. ఈ నొప్పి పడుకున్నప్పుడు తీవ్రమవు తుంటుంది. ముందుకు వంగి కూర్చునప్పుడు హాయిగా అనిపిస్తుంటుంది. ఇక అజీర్ణం దగ్గరికి వస్తే– కణితి ఏర్పడినప్పుడు పాంక్రియాస్‌లో జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో తిన్నది సరిగా జీర్ణం కాకపోవటం, కడుపుబ్బరం, మల విసర్జనలో మార్పుల వంటివి మొదలవుతాయి. కొందరికి కారణమేదీ లేకుండా వికారంగా అనిపించటం, కొంచెం తినగానే కడుపు నిండటం, ఆకలి తగ్గటం కూడా ఉండొచ్చు. చాలామందిలో బాగా ముదిరిన తర్వాతే క్లోమ క్యాన్సర్ బయటపడుతున్న నేపథ్యంలో ఇలాంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయటం తగదు. దీర్ఘకాలంగా నడుంనొప్పి, అజీర్ణంతో బాధపడుతుంటే ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి, వాటికి కారణమేంటన్నది తెలుసుకోవటం చాలా ముఖ్యం.

# రుక్మిణి ఖాతాలో మూడు పాన్ ఇండియాలు



ఇటీవలి కాలంలో రష్మిక మందన్న, కియరా అద్వాణీ, శ్రీలీల లాంటి పాపులర్ పేర్లు మాత్రమే వింటున్నాం. అలాంటి సమయంలో రేస్ లోకి దూసుకొచ్చింది రుక్మిణి వసంత్. ఈ బ్యూటీ కాంతార 2లో రాకుమారి పాత్రలో అద్భుత అభినయంతో ఆకట్టుకుంది. కాంతార 2 బాక్సాఫీస్ వద్ద దాదాపు 800కోట్లు వసూలు చేసింది. ఈ సినిమాతో పాటు, యష్‌తో %–%టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్%–%, జూనియర్ ఎన్టీఆర్ తో మోస్ట్ అవైటెడ్ %చీ=%నీల్ ప్రాజెక్టులోను నటిస్తోంది. రుక్మిణి కెరీర్ ఇటీవల కొత్త దశలోకి ప్రవేశించింది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించడం ఖాయమని, ఇద్దరు బిగ్గెస్ట్ పాన్ ఇండియన్ స్టార్లతో సినిమాలు తన రేంజును అమాంతం పెంచేస్తాయని కూడా అంచనా వేస్తున్నారు. రెండు క్రేజీ పాన్ ఇండియన్ సినిమాలు 1000 కోట్ల క్లబ్ లో చేరతాయని కూడా ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ రెండు సినిమాలతో పాటు మరో పెద్ద స్టార్ తో పాన్ ఇండియన్ సినిమాకి రుక్మిణి సంతకం చేయబోతోందన్న గుసగుస కూడా వినిపిస్తోంది. ఇక రుక్మిణి గురించి తెలుసుకోవాల్సిన చాలా విషయాలున్నాయి. ఈ భామ ఇకపై ఒకసారి ఒక విషయంపై మాత్రమే దృష్టి సారిస్తానని చెప్పింది. ఫోన్‌లు మన దృష్టిని చెదరగొట్టగలవు. కాబట్టి కొన్నిసార్లు నేను జర్నల్ లేదా స్కెచ్ చేసాను. పాత్ర నుండి భావోద్వేగపరంగా కొట్టుకుపోకుండా ఒక వస్తువుపై ఘాఢంగా దృష్టి పెట్టడానికి స్కెచింగ్ నాకు చాలా సహాయపడిందని రుక్మిణి తెలిపింది. రుక్మిణి నటనలోకి అడుగుపెట్టడానికి చాలా కాలం ముందు నుండి కథలను చాలా ప్రేమిస్తుంది. తన బాల్యం లోనే అమర్ చిత్ర కథ - టింకిల్ కామిక్స్ చదివిన రోజులను గుర్తు చేసుకుంది. స్వచ్ఛమైన హాస్యం కోసం, డెర్రీ గర్ల్స్ ఆమె ఎంపిక. తనకు %–%ఓం శాంతి ఓం%–% ఇష్టమైన చిత్రం అని కూడా చెప్పింది. ఇది పరిశ్రమను ప్రేమ సహా ఎప్పుడూ ద్వేషం నుంచి బయటపడేలా చేస్తుంది. నేను దానిని చూసిన ప్రతిసారీ కొత్తదాన్ని కనుగొంటాను అని రుక్మిణి చెప్పింది.



మృణాల్ ఠాకూర్ యొక్క తాజా ఫ్యాషన్ ఎంపిక



అబ్బురపరిచే రెడ్ డ్రెస్‌లో సారా అలీ ఖాన్ స్టన్స్

## ప్రభాస్ కి బాస్ గా లేడీ సింగమా?




ఎట్టకేలకు %–%స్పిరిట్%–% పట్టాలెక్కింది. రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. ప్రభాస్ సహా ప్రధాన పాత్రలన్నీ షూటింగ్ లో పాల్గొంటున్నాయి. కానీ సందీప్ వంగా ఏ పాత్రకు ఎలాంటి నటుడ్ని ఎంపిక చేసాడు? అన్నది మాత్రం ఇంత వరకూ బయటకు రాలేదు. సందీప్ ఎలాంటి పాత్ర రాసినా అది అంతే బలంగా ఉంటుంది? పాత్రకు తగ్గ సరైన నటుడినే ఎంపిక చేస్తాడు. అందులో ఎలాంటి సందేహం లేదు. చిరంజీవి, సంజయ్ దత్ లాంటి సీనియర్ స్టార్లు కూడా భాగమవుతున్నారనే ప్రచారం ఉంది. కానీ ఇందులో వాస్తవం లేదు. కొరియన్ నటుడు డాన్ లీ తప్ప మరే నటుడి పేరు అధికారికంగా బయటకు రాలేదు. ఈ నేపథ్యంలో తాజాగా %–%స్పిరిట్%–% లో బాలీవుడ్ పవర్ ఫుల్ లేడీ కాజోల్ ని భాగం చేస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇందులో ఆమెను లేడీ పోలీస్ బాస్ గా చూపించబోతున్నాడుట. అవినీతి ఐజీ పాత్ర బాధ్యతలు కాజోల్ కి అప్పగించినట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అవినీతి కి పరాకాష్టలా ఆ పాత్రలో కాజోల్ హైలైట్ అవుతుందని అంటున్నారు. పర్ఫెక్ట్ పోలీస్ యాటిట్యూడ్ ఉన్న నటి ఎవరని? వెతకగా కాజోల్ తారస పడినట్లు తెలుస్తోంది. సినిమాలో ప్రభాస్ పోలీస్ పాత్ర పోషిస్తోన్న సంగతి తెలిసిందే. ఇంత వరకూ డార్లింగ్ యూనిఫాం ధరించలేదు. చాలా సినిమాల్లో యాక్షన్ స్టార్ గా హైలైట్ అయ్యాడు. అలాంటింది పోలీస్ కథలో అతడి యాక్షన్ ఏ రేంజ్ లో ఉంటుందో ఊహకే అందదు. అయితే సినిమాలో అతడి పాత్ర పోలీస్ వ్యవస్థకు ఎంత స్ట్రాంగ్ గా ఉంటుంది? అన్నది చూడాలి. కాజోల్ ని ఐజీ పాత్రలో దించడం నిజమే? అయితే ప్రభాస్ రోల్ ఆమె కింద ఉంటుంది? లేదా సరి సమాన పాత్ర అయినా అవ్వొచ్చు. ఇలాంటి పాత్రల్లో కాజోల్ ఒదిగిపోతారని చెప్పాల్సిన పనిలేదు. కాజోల్ సెకెండ్ ఇన్నింగ్స్ లో సక్సెస్ రేట్ మిగతా సీనియర్ల కంటే బాగుంది. ఆమె లో యారోగెన్సీ, యాటిట్యూడ్ ఇలాంటి పాత్రలకు కలిసొస్తాయి. %–%రఘువరన్ బిటెక్ లో రియల్ ఎస్టేట్ కార్పోరేట్ కింగ్ పాత్రను ఏ రేంజ్ లో పోషించారో తెలిసిందే. ఆ పాత్ర సక్సెస్ అవ్వడానికి కారణం పాత్రలో యాటిట్యూడ్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. చాలా మంది నటులున్నా? దర్శకుడు వేల్ రాజా సలహా మేరకు దర్శకురాలు సౌందర్యా రజనీకాంత్ ఆమెను ఎంపిక చేసారు. రిలీజ్ తర్వాత ఆ నమ్మకం నిలబడింది. ప్రస్తుతం బాలీవుడ్ లో కాజోల్ వరుసగా మూడు సినిమాల్లో నటిస్తున్నారు. తాజాగా ఓ వెబ్ సిరీస్ కూడా కమిట్ అయ్యారు